# బీజింగ్ మరియు మాస్కో పర్యటించనున్న విదేశీ కార్యదర్శి

ఏప్రిల్ 11, 2014

విదేశీ కార్యదర్శి శ్రీమతి సుజాత సింగ్ ఏప్రిల్ 13-17, 2014 లలో బీజింగ్ మరియు మాస్కో పర్యటించనున్నారు.

ఏప్రిల్ 13-14 లలో విదేశీ కార్యదర్శి బీజింగ్ లో వుంటారు, అక్కడ ఆమె తన సహచర్యుడు వైస్ ఫారిన్ మినిస్టర్ లిఉ జ్హెంమిన్ తో కలిసి ఆరవ భారత్-చైనా వ్యూహాత్మక చర్చలకు సహాధ్యక్షత వహిస్తారు. భారత్-చైనా స్నేహపూర్వక పర్యటనల సంవత్సరమైన ఈ సంవత్సర రెండవ భాగములో నాయకుల-స్థాయి పర్యటనల విషయాల తో సహ ద్వైపాక్షిక సంబంధాలలోని అన్నీ అంశాలను ఇరు పక్షాలు చర్చిస్తాయి.

ఏప్రిల్ 16-17, 2014 లలో ఆమె మాస్కో లో తన సహచరులైన ఫస్ట్ డిప్యూటీ ఫారిన్ మినిస్టర్ వ్లాదిమిర్ తితోవ్ మరియు డిప్యూటీ ఫారిన్ మినిస్టర్ ఇగోర్ మొర్గులోవ్ తో కలిసి వార్షిక ఫారిన్ ఆఫీస్ సంప్రదింపులు జరుపుతారు. ఇరు పక్షాలు ప్రస్తుత సహకారాన్ని విశ్లేషించటముతో పాటు ఈ సంవత్సరము తరువాయి భాగములో వున్న వార్షిక శిఖర సమ్మేళనము నకు ముందుగా రాబోయే ఉన్నత స్థాయి ద్వైపాక్షిక పర్యటనలను సమీక్షిస్తాయి.

ఈ పర్యటనల ద్వారా, చైనా మరియు రష్యా లతో మన ద్వైపాక్షిక బంధాల నడక చక్కగా వుండేట్లు విదేశీ కార్యదర్శి నిర్ధారించనున్నారు.
న్యూ ఢిల్లీ
ఏప్రిల్ 11, 2014